# నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 20 అక్టోబర్ 2024

## తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


## 50 కుక్కల స్వైర విహారం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :** భూపాలపల్లి మున్సిపాలిటీ 14వ వార్డు జంగేడు లో సుమారు 50 కుక్కలకు మచ్చలతో కూడిన రోగం సోగిన కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు రోడ్డు పైకి రావాలంటే జంకుతున్న ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని చూసి చూడనట్లు ఉంటున్నారని జంగేడు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో చట్టాలపై అవగాహన



**8 ఇం క్లైన్‌కాలనీ,అక్టోబర్ 19( నినాదం) :** గోదావరిఖని మండల్ లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో 8వ కాలనీలోని సీఈఆర్ క్లబ్ లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. చెడు అలవాట్లకి దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే షీ టీం , డయల్ 100 కు కాల్ చేయాలని బాలికలకు చెప్పారు. జడ్జ్ అడిగిన పలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అహ్మదుల్లా, స్పందన స్కూల్ కరస్పాండెంట్ పాషం ఓదెలు, న్యాయవాదులు సదన్ కుమార్ , గుడికందుల భూమయ్య, చరణ్ రెడ్డి, శ్రవణ్. ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్బు కేశవ్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ రవిందర్ రావు, సిఆర్ క్లబ్ సెక్రెటరీ పి. రమేష్ ,సోషల్ వర్కర్ మిట్టపల్లి శంకర్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ

- వాల హరీష్ రావు



**మాదాపూర్ న్యూస్ (నినాదం) ప్రతినిధి :** మానవసేవే మాధవసేవ అన్న నినాదం స్ఫూర్తి మేరకు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన హఫీస్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు ఈ సందర్భంగా శనివారం మదీనాగూడ రామకృష్ణ నగర్ సర్కిల్ నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వాల హరీష్ రావు జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువుల కిట్టును పంపిణీ కార్యక్రమం చేపట్టి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా వాల హరీష్ రావు మాట్లాడుతూ నిత్యము పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆరోగ్య భద్రత విషయంలో పాటుపడుతున్నా పరిశుద్ధ కార్మికులను గౌరవించుకోవడం సంతోషంగా ఉందని సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వాల హరీష్ రావు తో పాటు పారిశుద్ధ్య కార్మికుల నిత్యావస్రాల కిట్టు పంపిణీ సహదాతలు షేక్ మీరావలి రసూల్ తోపాటు బాబు మోహన్ మల్లేష్ ఉమామహేశ్వరరావు కృష్ణారావు విష్ణు రెడ్డి లక్ష్మణ్ నాయుడు భాను ప్రకాష్ రాము గణేష్ రెడ్డి మల్లేష్ యాదవ్ రంగారావు ఆనందరావు వీరభద్ర రావు కేశవరావు తో పాటు కాలనీ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

## పిడుగు పాటుకు గేదె మృతి



**మహాముత్తారం, అక్టోబర్ 19, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయపల్లిలో కొర్ర సత్యంకు చెందిన గేదె శనివారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. బాధితుడు సత్యం తెలిపిన వివరాల ప్రకారం ఉదయం మేతకు వెళ్లిన గేదె సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో ఒక్కసారిగా పిడుగు పడి మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. 40 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. అయితే గత మూడు నెలల క్రితం కూడా పిడుగుపాటుతోనే ఓ గేదె మృతి చెందింది. మూడు నెలల వ్యవధిలో రెండు గేదెలు పిడుగుపాటుతో మృతి చెందడంతో సుమారు రూ. 80 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

- చైర్మన్‌గా పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్



**చేవెళ్ల అక్టోబర్ 19( నినాదం న్యూస్):** మార్కెట్ కమిటీ అభివృద్ధికి వంతు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభా అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలే యాద యాదయ్య ఆధ్వర్యంలోని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కెసిఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ చేవెళ్ల పట్టణానికి చెందిన బేకరీ రాములు, డైరెక్టర్లను, జిల్లా వ్యవసాయ అధికారి రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు.. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ పెంటయ్య గౌడ్, మాట్లాడుతూ తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు సమస్యలను పరిష్కరిస్తానని, అలాగే కూరగాయలు పండించే రైతులకు ఇలాంటి సమస్యలు ఎదురైన తన వంతు బాధ్యతగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను మార్కెట్కు వచ్చినప్పుడే రైతులు లాభపడతారని వ్యవసాయ మార్కెట్లో కావలసిన, గోదాంలో కోల్డ్ స్టోరేజ్ నెలకొల్పడం జరుగుతుందని అన్నారు. పెంటయ్య గౌడు కు 2010లోనే మార్కెట్ కమిటీ చైర్మన్ రావాల్సి ఉండేదని అన్నారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఇలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చేవెళ్ల మార్కెట్ యార్డును లాభాల దిశగా నడిపించేందుకు మంత్రివర్గంతో చర్చించి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని వాహనాలు నడపాల్సిందేనని, ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే ఈ రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్గ ట్కరితో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు తొందరగా రోడ్డు పనులు చేపడతామని, అంతేకాకుండా వికారాబాద్ తాండూర్, ఈ రోడ్డును విస్తరింప చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, శబరి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సమత వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన

# సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ బృందం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 19:** నారాయణపేట జిల్లా అప్పంపల్లి దగ్గర నూతనంగా మెడికల్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. ప్రస్తుతం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న వైద్య కళాశాలను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్ ఆధ్వర్యంలో నారాయణపేట డివిజన్ బృందం శనివారం సందర్శించింది. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ కిషన్ ను, కళాశాల సిబ్బందిని కలవడం కలిశారు. ప్రభుత్వం కల్పించిన వసతులను పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం మంచి పరిణామం.ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుంది అన్నారు. మెడికల్ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి త్వరగా విద్యార్థులకు ,ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపల్ రామ్ కిషన్ ను కోరడం జరిగింది. అనేకమంది రోగులు నారాయణపేట హాస్పిటల్ లో వైద్యం దొరకటం లేదని మహబూబ్ నగర్, హైదరాబాద్ లాంటి హాస్పిటల్ లకు ఎక్కువ మంది పేషెంట్లను రిఫర్ చేయడం జరుగుతుందని, ఇకముందు అలా కాకుండా మెజార్టీ వైద్యం నారాయణపేట జిల్లా హాస్పిటల్ లో ప్రజలకు దొరికే విధంగా హాస్పిటల్ ను వైద్య కళాశాలను అభివృద్ధి పరచాలని కోరారు. ఈ డెవలప్ మెంట్ లో ఏ అవసరం వచ్చిన మాస్ లైన్ పార్టీ అధికారులకు, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉంటుందన్నారు. అదే రకంగా నూతనంగా నిర్మించిన వైద్య కళాశాల దగ్గర డాక్టర్లకు, ప్రొఫెసర్ లకు, వైద్య సిబ్బందికి క్వాటర్స్ నిర్మించాలని, అప్పుడే ప్రజలకు మంచి వైద్య సేవలు అత్యవసర వైద్య సేవలు 24 గంటలు అందటానికి అవకాశం ఉంటుందన్నారు. దీనికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఏది ఏమైనా నూతనంగా నిర్మించిన కళాశాల ఈ ప్రాంతంలో ఏర్పాటుచేసి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాల ఏర్పాటును స్వాగతిస్తూ,ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా శ్రమించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ బృందం ధన్యవాదాలు తెలిపారు.

